ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
2. స్వచ్ఛతను జీవితంలో అంతర్భాగం చేసుకుంటామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.
3. మూసీ నదీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన భాధితులకు బిజెపి అండగా నిలుస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.
4. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఈరోజు ప్రారంభమైంది. రేపటినుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

-----

**GANDHI**

జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతిని ఈరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాపూజీకి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా విదేశాలలోని రాయబార కార్యాలయాలలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఢిల్లీలోని బాపూజీ సమాధి రాజ్ ఘాట్ వద్ద సర్వధర్మ ప్రార్థనా సమావేశం జరిగింది. తెలంగాణలో బాపూజీ చిత్రపటానికి అనేకమంది నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూజీ బోధనలను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లోని బాపూఘాట్ వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాపూజీకి నివాళులర్పించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలో సత్యం, ధర్మమే సైన్యంగా

బాపూజీ పోరాటం చేశారని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా కూడా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి.

**DESK / PTCs**

**PM – SWACHHATA HI SEVA**

తమ జీవితాల్లో స్వచ్ఛతను అంతర్భాగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలను కోరారు. స్వచ్ఛతకు నిబద్ధత జీవితకాల వాగ్దానమని, ఒకసారి చేసి వదిలేసేది కాదని అన్నారు. కొత్త ఢిల్లీలో స్వచ్ఛభారత్ మిషన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ను సాధించడానికి నిరంతరాయంగా కృషి చేయవలసి ఉందని అన్నారు. స్వచ్ఛతను ఒక ప్రజా ఉద్యమంగా మలచిన 140 కోట్ల మంది ప్రజల అచంచల స్ఫూర్తిని ఆయన కొనియాడారు. స్వచ్ఛభారత్ మిషన్ కు ప్రతి ఒక్కరూ కృషి చేశారన్నారు. దేశ ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది, మత నాయకులు, అథ్లెట్లు, సెలబ్రిటీలు, ఎన్జీవోలు, మీడియా సిబ్బంది అందరూ కూడా స్వచ్ఛభారత్ మిషన్ ను విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు సంబంధించిన 9 వేల 600 కోట్ల రూపాయల ప్రాజక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల్లో అమృత్, అమృత్ 2.ఓ, జాతీయ స్వచ్ఛంగా మిషన్, గోబర్ ధాన్ పథకం కింద 15 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ప్రాజక్టులున్నాయి.

**NSD**

**BANDI**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతిని జరుపుకున్నారు. కరీంనగర్లో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఖాదీ స్టాల్ లో ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు.

**PTC / KMN**

**LB SASTRY**

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ప్రధానమంత్రి "జై జవాన్ – జై కిసాన్" పిలుపుతో జాతిని మేల్కొలిపారని రేవంత్ రెడ్డి కొనియాడారు.

కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తర్వాత కలాసీగూడ పార్క్ లైన్ రోడ్డులో స్థానికులతో కలిసి వీధులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రజా ఉద్యమం అని చెప్పారు.

**PTC / HYD**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడవసారి అధికారం చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతోంది. ఈ 100 రోజుల్లో యువత కోసం, సామాన్యుల ఆర్థిక స్వావలంబన కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధానమంత్రి చేసిన, చేస్తున్న కృషిపై వరంగల్ కు చెందిన డాక్టర్ విజయలక్ష్మి ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్...

**పిటిసి, వరంగల్**

**COAL MINISTER**

మూసీ సుందరీకరణ ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన ప్రజలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు బాధితులను పరామర్శించేందుకు కిషన్ రెడ్డి మూసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసీనగర్, కృష్ణనగర్ లలో పలు కుటుంబాలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కూల్చివేతలకు

వ్యతిరేకంగా తాము నిలబడతామని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం కోసం బిజెపి అండగా నిలుస్తుందన్నారు.

**MSL**

**KTR**

మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన వారికి సహాయపడేందుకు తెలంగాణభవన్లో బిఆర్ఎస్ లీగల్ టీం అందుబాటులో ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు తెలిపారు. మూసీనది ఇతర చెరువుల ఒడ్డున, బఫర్ జోన్లలో నివసిస్తూ హైడ్రా మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు వల్ల నష్టపోయినవారు పార్టీ లీగల్ బృందం నుంచి సహాయం పొందవచ్చన్నారు.

**DESK**

**BATHUKAMMA**

తొమ్మిది రోజులు పాటు జరుపుకునే రంగురంగుల పూల పండుగ బతుకమ్మ ఈరోజు ప్రారంభమైంది. ఈరోజు మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా జరుపుకుంటున్నారు. సకలజనుల ఐక్యత, సబ్బండ వర్ణాల ఐక్యతను చాటేందుకు రాష్టర్ ప్రభుత్వం ఈ పండుగను అధికారిక పండుగగా జరుపుకుతోంది. రవీంద్రభారతిలో ఈ సాయంత్రం నుంచి 9 రోజుల పాటు బతుకమ్మ వేడుకలు జరుగుతాయి. ట్యాంక్బండ్ పై ఈ నెల 10వ తేదీన సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉంటే శరన్నవరాత్రి ఉత్సవాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దుర్గామాతా ఆలయాలను సుందరంగా అలంకరించారు.

**DESK / MSL**

**EKALAVYA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్ళపల్లి గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలకు జార్ఖండ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , ఏటూరునాగారం ప్రాజెక్టు డైరక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు 40 కోట్ల రూపాయల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో ఈ కో-ఎడ్యుకేషనల్ పాఠశాలను నిర్మించినట్లు చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఉత్తమమైన విద్యను అందించనున్నట్లు చెప్పారు.

**PTC / BKGM**

**GO 317**

317 జీవో వల్ల స్థానిక జిల్లా పోస్టింగులు పొందలేని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అనేకమంది ఈరోజు హైదరాబాద్ గాంధీభవన్ ఎదుట భారీ ఎత్తున నిరసన నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. దీంతో నాంపల్లి రోడ్డులో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గాంధీభవన్ వద్ద పరిస్థితిని అదుపు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. మరిన్ని ఖాళీలను సృష్టించి తమకు స్థానిక జిల్లాల్లో పోస్టింగు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**DESK**

**PRISONER**

కరీంనగర్ జిల్లా జైలులో మహాత్మాగాంధీ జయంతిని ఖైదీల దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జైలు నుంచి విడుదలైన వారికి సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఖైదీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు పోలీసు కమీషనర్ అభిషేక్ మహంతి తెలిపారు.

**TC / KMN**

**VEMULAWADA**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ సంపత్ రెడ్డి తెలిపారు. పట్టణంలో రోజుకి గంట

చొప్పున 18 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య శిబిరాలు నిర్వహించామని, విద్యార్థులతో ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

**PTC / RJSL**

**AWARENESS**

భద్రాచలం మారుతీ నర్సింగ్ కళాశాలలో షీ టీమ్, సైబర్ నేరాల గురించి నర్సింగ్ విద్యార్థులకు పోలీసులు, అధికారులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా తమను వేధిస్తే వెంటనే షీ టీమ్స్ కు 1930 ఫోన్ చేయాలని పోలీసులు కోరారు.

**PTC / BKGM**

**SUREKHA**

సోషల్ మీడియాలో తనను వేధిస్తున్న అకౌంట్లపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చెప్పారు. రాష్ట్రంలోని 3 ఖాతాల నుంచి , దుబాయ్ లోని 3 ఖాతాల నుంచి తనను వేధిస్తున్నారని తెలిపారు. కొండా సురేఖను సామాజిక మాధ్యమంలో వేధించడానికి తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు స్పష్టం చేశారు.

**DESK**

**KAYAKALPA**

ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే కాయకల్ప అవార్డు వరుసగా మూడోసారి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆస్పత్రికి లభించింది. రాష్ట్రంలో సుమారు 100 ఏరియా ఆస్పత్రులు ఉండగా, మూడం చెల విధానంలో ఈ అవార్డు ను ఎంపిక చేశారు. మొదటి స్థానంలో నిలిచిన ఆస్పత్రికి ప్రభుత్వం నుంచి 15 లక్షల రూపాయల నగదు బహుమతి అందజేస్తారు. మూడోసారి అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య, ఆర్ఎంవో సంతోష్ చారి ఆకాశవాణి కితెలిపారు.

**PTC / RJSL**